క్లుప్తంగా

రోగులకు మెరుగైన సేవలు



వాహనాలను పార్కింగ్ ప్లేస్‌లో పెట్టాలని సూచిస్తున్న డీసీహెచ్‌ఎస్ పాల్ రవికుమార్

ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించనున్నట్లు డీసీహెచ్‌ఎస్ పాల్‌రవికుమార్ తెలిపారు. మంగళవారం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిని డీసీహెచ్‌ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఇష్టారాజ్యంగా పార్కు చేసిన వాహనాలను వెంటనే పార్కింగ్ ప్లేస్‌లో ఉంచాలని దగ్గరుండి తీయించారు. అనంతరం ఓపీ విభాగాన్ని పరిశీలించారు. వైద్యాధికారి చౌదరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డీలర్లు అందుబాటులో ఉండాలి

బొమ్మనహాళ్: చౌక డిపో డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వినియోగదారులకు రేషన్‌ను సక్రమంగా అందించాలని తహసీల్దార్ మునివేలు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో చౌక దుకాణాల డీలర్లు, ఎండీయూ వాహనదారులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మునివేలు మాట్లాడుతూ ప్రతి నెలా 1 నుంచి 18వ తేదీ వరకు ఎండీయూ వాహన నిర్వాహకులు అందుబాటులో ఉండాలన్నారు. డీటీ శ్యామ్, డీలర్ల సంఘం అధ్యక్షుడు పయ్యావుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే చర్యలు

కూడేరు: బాల్య వివాహాలు చట్టరీత్యా చర్యలు తప్పవని, బాల్య వివాహాలను ప్రోత్సహించినా నేరమేనని ట్రైనీ కలెక్టర్ వినూత్న హెచ్చరించారు. కడదరకుంటలో ఈ నెల 9న బాల్య వివాహం చేస్తుండగా అధికారులు, పోలీసులు అడ్డుకున్నారు. వారం రోజుల క్రితం తిరిగి బాలికకు రహస్యంగా పెళ్లి జరిపించారు. మంగళవారం ఏఎస్‌ఐ రామానాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ, మహిళా పోలీసు వెంకరమణమ్మ, పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు ట్రైనీ కలెక్టర్ వినూత్న వద్ద బాలికను, తల్లిదండ్రులు, పెళ్లి కుమారుడిని హాజరుపరిచారు. 18 ఏళ్లు నిండే వరకు సీడబ్ల్యూసీ (బాలల సంరక్షణ కమిటీ)లో ఉంచి చదివించాలని ఆమె అధికారులను ఆదేశించారు.

గవిమఠం బ్రహ్మోత్సవాల పోస్టర్ల విడుదల




పోస్టర్లను విడుదల చేస్తున్న వీరశైవ సంఘం నాయకులు

ఉరవకొండ: స్థానిక గవిమఠంలో ఉరవకొండ తాలుకా వీరశైవ సంఘం ఆధ్వర్యంలో గవిమఠం బ్రహ్మోత్సవాల పోస్టర్లను మంగళవారం సహాయ కమిషనర్ రాణితో కలిసి ఆవిష్కరించారు. వీరశైవ సంఘం కార్యదర్శి పాటిల్ నిరంజన్‌గౌడ్ మాట్లాడుతూ మార్చి 4 నుంచి ప్రారంభమయ్యే గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మఠం జూనియర్ అసిస్టెంట్ గోపి, నారాయణస్వామి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి షటిల్ టోర్నీ

ఉరవకొండ: ప్రసిద్ధిగాంచిన ఉరవకొండ చంద్రమౌళీశ్వర స్వామి గవిమఠం బ్రహ్మరథోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకరిబసవస్వామి రిక్రియేషన్ క్లబ్‌లో జిల్లా స్థాయి షటిల్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు క్లబ్ కార్యదర్శి రవీంద్రనాథ్, ఉపాధ్యక్షుడు ఎర్రిస్వామినాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్‌కార్డుతో పాటు ప్రవేశ రుసుం రూ.500 చెల్లించి, పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మార్చి 8 నుంచి 10 వరకు జరగనున్న టోర్నీని ఎస్‌కే ఆర్‌సీ క్లబ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టోర్నీలో విజేతకు రూ.15,116, రన్నర్స్‌కు రూ.10,116 ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్: 9492554774, 9908625717, 9866924490లో సంప్రదించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ



సరస్వతి పూజ చేస్తున్న పదో తరగతి విద్యార్థులు

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులు భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ నిర్వహించారు. సరస్వతి దేవి విగ్రహానికి పూజలు జరిపించారు. త్వరలో పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు సరస్వతి పూజ నిర్వహించారు. హెచ్‌ఎం రాజ్‌కుమార్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలి

రాయదుర్గంటౌన్: మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కార్మికులతో కలిసి ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలనే డిమాండ్‌తో సీఎం చంద్రబాబుకు పోస్టు కార్డులను పంపి నిరసన తెలియజేశారు.

మహిమాన్వితం.. నిత్య శోభితం

- మహాశివరాత్రి ఉత్సవాలకు గవిసిద్ధేశ్వరుడు ముస్తాబు
- ఆంధ్ర – కర్ణాటక రాష్ట్రాల భక్తులకు కొంగుబంగారం





రాయదుర్గం: ముస్తాబైన గర్భాలయం

రాయదుర్గం: మహా శివరాత్రి పరమ శివుడికి అత్యంత ప్రీతకరమైన రోజు. మహాశివరాత్రి పర్వదినాన గరళ కంఠుడికి పూజలు చేస్తే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తులు నమ్మకం. బుధవారం జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాలకు రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. కర్ణాటక సరిహద్దులోని డీ హీరేహాళ్ మండలం సిద్దాపురం సమీపంలోని కొండల మధ్య వెలిసిన గవిసిద్దేశ్వరడు భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచాడు. క్రీస్తు పూర్వం వెయ్యేళ్ల క్రితం ఉద్భవించిన శివలింగం కొన్నేళ్ల క్రితం వరకు పాడుబడింది. గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయవేత్త, కర్ణాటక మాజీ ఎంపీ హెచ్‌జీ రాములు కృషితో ఆలయం అభివృద్ధికి నోచుకుంది. సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు, లింగాల ప్రతిష్టాపన, మంటపాల నిర్మాణం చేపట్టారు. దీంతో పర్యాటక కేంద్రంగా మారింది. ప్రస్తుతం సినీ ప్రముఖులు, ఆంధ్ర, కర్ణాటక ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యేలు స్వామి కి భక్తులుగా మారి తరచూ దర్శించుకుంటున్నారు.

ప్రతి శివరాత్రికి ఉత్సవాలు...

ప్రతి శివరాత్రికి ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. ఆలయం చుట్టూ శోభిల్లే ప్రకృతి, కొండల మధ్య కొలువు దీరిన ముక్కంటేశ్వరుడి దర్శనానికి భక్తులు తండోపతండాలు తరలివస్తారు. ముందస్తుగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో భద్రతాచర్యలు చేపట్టారు. జాగరణకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

శివపూజకు వేళాయె..!

రాయదుర్గంటౌన్: పట్టణంలోని హటకేశ్వరస్వామి, మార్కండేయస్వామి, చెన్నవీరస్వామి, చంద్రమౌళేశ్వరస్వామి, బీటీపీ రోడ్డులోని బసవేశ్వరస్వామి, నేతాజీ రోడ్డులోని రామలింగేశ్వరస్వామి, జంబుకేశ్వరస్వామి, రాజవిద్యాశ్రమం, శ్రీనగరేశ్వరస్వామి ఆలయం, ఓబుళాచారి రోడ్డులో వెలసిన రేవణ సిద్దేశ్వరస్వామి ఆలయాల్లో శివుడికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు.

దేశంలోనే తొలి పాదరస శివలింగం..

రాయదుర్గంలోని శ్రీరాజ విద్యాశ్రమంలోని పాదరసంతో తయారు చేసిన శివలింగానికి పూజలు జరుగుతాయి. 1974లో అప్పటి ఆశ్రమ పీఠాధిపతి జీవన్ముక్త స్వాములు, జడసిద్దేశ్వర సరస్వతీ స్వామి ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం హరిద్వార్‌లో ప్రతిష్ఠించిన పాదరస విగ్రహం దేశంలో రెండోదని ఆశ్రమ ప్రస్తుత పీఠాధిపతి వాసుదేవానంద సరస్వతీ స్వామి తెలిపారు.

కూడేరు: మండల కేంద్రంలోని దక్షిణ భారత దేశంలోనే ప్రసిద్ధిగాంచిన శివాలయాల్లో పార్వతీ పరమేశ్వర జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఒకటిగా నిలిచింది. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు జాగరణ చేసేందుకు వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాన్ని జోడు లింగాల ఆలయం మైదానం జేసీబీతో శుభ్రం చేయించారు. ఆలయ ఆవరణలో నీడ వసతి కల్పించారు. ఆలయం ముందు భాగంలో కొండపై ఉన్న వీరభద్రుడిని దర్శించుకోవడానికి వీలుగా వసతి కల్పించారు.

రాత్రంతా జాగరణ..

మహాశివరాత్రి పర్వదినాన బుధవారం వేకువ జామునుంచే విశిష్ట పూజలు నిర్వహించి, రాత్రి జాగరణకు సర్వం సిద్ధం చేశారు. ఆలయం వద్ద వందలాది మంది భక్తులు తరలివచ్చి జాగరణ చేస్తారని తెలిపారు. రాయదుర్గం అర్బన్, గుమ్మఘట్ట, డి హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు, రాయదుర్గం మండలాల వ్యాప్తంగా శైవక్షేత్రాలన్నీ శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి.

ఆలయ విశిష్టత ఇదీ..

సిద్దాపురంలో క్రీస్తు పూర్వం ఓ రాక్షసి గ్రామంలో చొరబడి నిత్యం ఏదో ఓ ఇంట్లో మనుషుల రక్తం తాగేది. దాని పోరు భరించలేక శివ కీర్తనలతో పెద్ద ఎత్తున హోమాలు, నిత్య పూజలు చేపట్టారు. దాని పోరు తగ్గకపోవడంతో ఊరు వదిలేందుకు సిద్ధమయ్యారు. ఇంతలోనే చిన్న శిశువుగా ప్రత్యక్షమై.. గ్రామస్తుకు ధైర్యం చెప్పారు. రాక్షసిని గ్రామ సమీపంలోని దొణవద్ద సంహరింపజేసి ఆత్మస్థైర్యం నింపారు. రాక్షసి రక్తం కడిగిన దొణ వద్ద వందల ఏళ్లుగా నీరు నిత్యం ప్రవహిస్తుండడం విశేషం.ఇదంతా ఆలయం వద్ద లిఖించబడిన నాటి పురాణ పాఠంగా గ్రామస్తులు నేటికీ చెప్పుకుంటున్నారు. ఆ తర్వాత శిశువు ఆలయం పక్కనే ఉన్న మహా వృక్షం వద్ద తపస్సు చేస్తున్నట్లు కొండల మధ్య ప్రతిష్ఠింపబడ్డాడని ఈ ప్రాంత ప్రజల్లో నమ్మకం. 108 శివలింగాలు ఏర్పాటు చేయడంతో ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రఖ్యాతిగాంచింది.



రాయదుర్గం: 101 శివలింగాలకు ప్రత్యేక పూజలు చేపట్టిన భక్తులు



రాయదుర్గం: నేలనుంచి కొలువుదీరిన ఉద్భవమూర్తి



రాయదుర్గంలో వెలసిన పాదరస లింగం

కమనీయం.. కల్యాణోత్సవం



శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

కంబదూరు: మండల కేంద్రంలోని పురాతన శ్రీకమల మల్లేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం మంగళవారం కనులపండువగా జరిగింది. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు దంపతులు స్వామి కి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కల్యాణోత్సవానికి హాజరై పూజలు చేశారు.

ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు



తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ శివరాత్రి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. శివుడి కృప, కటాక్షం నియోజకవర్గ ప్రజలందరిపైనా ఉండాలని కోరుకున్నారు.

శుభకార్యం



వధూవరులను ఆశీర్వదిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

వజ్రకరూరు: స్థానిక తొగటవీర క్షత్రియ కల్యాణ మంటపంలో వజ్రకరూరు పంచాయతీ వార్డు సభ్యుడు అచ్చనాల మధుసూదన్, రమాదేవి దంపతుల కుమారుడు పార్థీవ్‌కృష్ణ, మడకశిరకు చెందిన రమాప్రియ, లక్ష్మీకాంతప్ప దంపతుల కుమార్తె చందన వివాహ రిసెప్షన్‌కు విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మున్సిపల్ సమావేశం వాయిదా

రాయదుర్గంటౌన్: రాయదుర్గం మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మంగళవారం 16 మంది సభ్యులతో చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. తొలుత అజెండాలోని అంశాలను మున్సిపల్ సిబ్బంది చదివి వినిపిస్తుండగా, కొద్ది సేపు తర్వాత ఇద్దరు వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, మరో నలుగురు కౌన్సిలర్లు హాజరయ్యారు. అజెండాలోని అంశాలు చదువుతుండగానే కౌన్సిలర్ బండి అజయ్ జోక్యం చేసుకొని కోరం లేకుండా సమావేశం నిర్వహించడం సరికాదని, గత నెలలో ఎందుకు ఆలస్యంగా ప్రారంభించారని కమిషనర్‌తో వాదనకు దిగారు. సభ్యులు వాదనలతో మున్సిపల్ చైర్‌పర్సన్ స్పందించి సమావేశాన్ని అర్ధంతరంగా వాయిదా వేశారు. అనంతరం ప్రశ్నలు లేవెనెత్తిన కౌన్సిలర్లు బండి అజయ్ తదితరులు సమావేశం నిర్వహణలో కోరం విషయమై కమిషనర్ చాంబర్‌లో మాట్లాడుతుండగా సభ్యుల మధ్య వాదోపవాదాలు, తోపులాట జరిగింది. పోలీ సులు జోక్యం చేసుకొని గొడవ సద్దుమణింగించారు.

అర్జున్ కుటుంబాన్ని ఆదుకుంటాం

వజ్రకరూర్: మండలంలోని పీసీ ప్యాపిలికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అర్జున్ మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం అర్జున్ కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. అధైర్యపడొద్దండి.. పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అర్జున్ మృతదేహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, సర్పంచులు జ్యోతిబాయి, మల్లెల జగదీష్, నాయకులు కిష్టప్ప, వీరా నివాళులర్పించారు.

మహిళల పట్ల గౌరవంగా మెలగాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప

రాయదుర్గం: మనమంతా ప్రజాప్రతినిధులం.. మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవాలని, దురుసుగా మాట్లాడే పద్ధతి సరికాదని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప హితవుపలికారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో కలసి విలేకరులతో మాట్లాడారు. పురపాలక సంఘం పరిధిలోని 32 వార్డుల నుంచి ఎన్నికైన ప్రతి కౌన్సిలర్‌ను సమానంగా చూసే బాధ్యత తనపై ఉందన్నారు. కావాలనే ఒకరిద్దరు తనపై బురదజల్లుతున్నారన్నారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో సాధరణ సమావేశం కోరంతో ప్రారంభమైందన్నారు. ఈలోపు అజెండాలోని మూడు అంశాలు పూర్తి చేశామన్నారు. ఆలస్యంగా వచ్చిన కౌన్సిలర్లు సమావేశం ఏ సమయానికి ప్రారంభించారు.. కోరం ఉందా? అంటూ వాగ్వాదానికి దిగారన్నారు. ఇంతలోనే ఓ కౌన్సిలర్ మీరంతా రూ.50 వేలు తీసుకొని సమావేశానికి వచ్చారంటూ మహిళా కౌన్సిలర్‌ను చూస్తూ ఆరోపణలు చేయడంతో వివాదం ముదిరిందన్నారు. తాను వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు 29 మంది కూడా తన కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నానని, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతోనే తనను పార్టీ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేశారన్నారు. ఇటీవల సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కూడా అందరికీ ఈ విషయం తెలియజేశారన్నారు. అయినా కొందరు వక్రబుద్ధి మానుకోవడం లేదన్నారు. కౌన్సిలర్లు గౌని లావణ్య, పొరాళ్ల గోవిందరాజులు, పైతోట సంజీవ,అరవ రేఖ, శారదమ్మ, తాడురు బాగ్యమ్మ, నసీమా, గోనబావి లుబ్న గజాల, షభిరాభీ, చెన్నవీరప్ప, ఐనాపురం మంజునాథ, శివపుత్ర, కోఆప్షన్ సభ్యులు కడ్డిపుడి నజీర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు



విశ్వకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



రోగులకు అన్నదానం చేస్తున్న విశ్వ దంపతులు

ఉరవకొండ: మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అనంతపురంలోని విశ్వ స్వగృహం వద్ద జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, మండల , అనుబంధ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వ సతీమణి భువనేశ్వరి, తనయుడు వై.ప్రణయ్‌రెడ్డిలతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. అనంతపురంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా ముఖ్యనేతల ఆధ్వర్యంలో విశ్వేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పార్టీ ముఖ్యనేతలు మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో 600 మందికి అన్నదానం చేశారు.

బెళుగుప్ప: అనంతపురంలోని స్వగృహంలో విశ్వేశ్వరరెడ్డికి మండల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పాటిల్ శ్రీనివాస్, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఎస్టీ విభాగం నాయకులు శ్రీనివాస్ నాయక్, అంకంపల్లి, దుద్దేకుంట సర్పంచులు రుద్రానంద, రత్నమ్మ, నాయకులు శ్రీనివాసరెడ్డి, యూత్ నాయకులు అశోక్‌యాదవ్, పురుషోత్తం, బాబు, గోపాల్ యాదవ్, పురుషోత్తం యాదవ్, అంగడి ఎర్రిస్వామి, నరేంద్ర, సోషల్ మీడియా వన్నూరస్వామి, వీరాంజి, రాజేష్ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉరవకొండ: ఉరవకొండ సబ్ డివిజన్ పరిధిలో 27న 33 కేవీ 11 పీడర్ మరమ్మతు చేస్తుండడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ భాస్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం ఉంటుందన్నారు.

రేషన్ తీసుకోకపోతే డీ యాక్టివ్ తప్పదు

కణేకల్లు: మండలంలో ఆరు నెలల నుంచి చౌకధాన్య డిపోల్లో నిత్యావసర సరుకులు తీసుకోని వారి సంఖ్య 10 శాతం పైనే ఉందని, వీరంతా మార్చి నెలలో తప్పక రేషన్ తీసుకోవాలని తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. ప్రతి నెలల 88 శాతం మంది మాత్రమే నిత్యావసర సరుకులు తీసుకుంటున్నారన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇళ్ల క్రమబద్ధీకరణకు అవకాశం

శెట్టూరు: అభ్యంతరం లేని స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలు వాటిని క్రమబద్ధీకరించుకోవచ్చని తహసీల్దార్ ఈశ్వర్యశెట్టి తెలిపారు. ప్రభుత్వం ఇటీవల జీవో 30 విడదల చేసినట్లు మంగళవారం తెలిపారు.

స్లాబ్ పెచ్చులు పడి బాలుడికి గాయాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీలో ఓ నూతన ఇంటి పైకప్పు సెంట్రింగ్ స్లాబ్ పెచ్చులూడిపడి దయానంద అనే చిన్నారి మంగళవారం గాయపడ్డాడు. నూతన ఇంటి నిర్మాణం స్లాబ్ పెచ్చులు ఊడగొడుతుండగా బాలుడు అదే సమయంలో అక్కడికి ఆడుకుంటూ వెళ్లాడు. స్లాబ్ పెచ్చు బాలుడిపై పడింది. చిన్నారిని అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు.

హౌసింగ్ ఏఈల బదిలీ

రాయదుర్గంటౌన్: రాయదుర్గం రూరల్ ఏఈ చైతన్యకు అర్బన్ బాధ్యతలు ఇచ్చారు. బ్రహ్మసముద్రం ఏఈ రామ్మోహన్‌ను రూరల్ ఏఈగా నియమించారు. అర్బన్ ఏఈ జయచంద్రను బ్రహ్మసముద్రానికి బదిలీ చేశారు. రాయదుర్గం హౌసింగ్ అర్బన్ ఏఈ కార్యాలయాన్ని గౌడ లేఅవుట్‌కు వెళ్లే దారిలో ఉన్న భవనంలోకి మార్చినట్లు ఏఈ చైతన్య తెలిపారు.

జాబ్‌మేళాలో 29 మందికి ఉద్యోగాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జాబ్‌మేళాలలో 29 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఏడీఎంఎస్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, సీఐఎల్, పేటీఎం కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. డీఆర్‌డీఏ సీడాప్ సావిత్రిమ్మ, ఏపీ ఎస్‌ఎస్‌డీసీ కోఆర్డినేటర్ రాము పాల్గొన్నారు.

గుండె పోటుతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గోళ్లలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త ధనంజయ గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలారి వెంకటేష్, మండల కన్వీనర్ గోళ్ల సూరి, జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రెహమాన్, గోళ్ల మోహన్‌రెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

శెట్టూరు: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బాల్యవివాహాలపై మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. ప్రథమ స్థానంలో శెట్టూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని పి.నిత్య బ్రాహ్మిణి, ద్వితీయ లక్ష్మంపల్లి పాఠశాల సి.అమృత, మూడో స్థానంలో చెర్లోపల్లి పాఠశాల ఎం. శశాంక్ వత్సల్ నిలిచినట్లు తెలిపారు.

తప్పిన పెను ప్రమాదం

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం రోడ్డు పక్కన గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మంటలు ఎగిసిపడి చుట్టుపక్కల ఉన్న నర్సరీలకు వ్యాపించాయి.స్థానికులు ఫైర్ సిబ్బంది సహాయంతో మంటలు అదుపు చేయించారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పట్టణ, రూరల్ వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. రాయదుర్గం మండల, మున్సిపల్ పార్టీ కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మంగళవారం ఉత్తర్వులు అందాయి. రాయదుర్గం వైఎస్సార్‌సీపీ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులుగా గోల్డ్ ఇస్మాయిల్, పలువురి రాము, ప్రధాన కార్యదర్శులు నరసింహులు, తిమ్మప్ప మాచర్ల, కురుబ నాగరాజు, సి.ప్రహ్లాద, కార్యదర్శులు బి.ఉమేష్, ఎంఎస్ శ్రీనివాసులు, పి.సత్యనారాయణ, దొడగట్ట ఆంజనేయులు, నాగల్లి నగేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కంబ్లీ సిద్దప్ప, షేక్ పీరా, ఎన్.దేవేంద్రప్ప, జలంధర్‌రెడ్డి, నాయకుల రామకృష్ణ, ఎం.హరిప్రసాద్, బషీర్, అరవా ప్రభాకర్, బి.శివలింగ, బషీర్, బి.సుధాకర్, రేణుక తిరుమల, హనుమంతరాయుడు, కె.ఎర్రిస్వామిరెడ్డి, ఏ.అనంద్, వై.శ్రీనివాసులు, ఎస్.చాంద్ బాష, ఎం.వలిబాషా, ఎల్.ధర్మన్న, నాయకుల రాజు, వై.తిమ్మికృష్ణ, ఎం.ఇందిరమ్మ, నాయకుల విజయ్, జి.ఖాలిక్, లడ్డు జిలాన్, హయాత్‌బాష, ఎస్.అల్లాబకాష్, పి.ఉమాపతి, అల్తాఫ్, తాడూరు చన్నమల్ల, అస్లాం బాష, గోరంట్ల గౌరమ్మ, షేక్ అబుబక్కర్, జబీ, సైపుల్లా, గొంల్ల విజయ్‌కుమార్, పి.ఖుద్దూస్‌లను ఎన్నుకున్నారు.

మండల పార్టీ కమిటీ..

రాయదుర్గం మండల ఉపాధ్యక్షులుగా డి.బాబుల్, వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.బొజ్జన్న, పి.రఘునాథరెడ్డి, జి.జయన్న, జి. రామాంజనేయులు, ఎం.రుద్రమని, జి.రమణ, కార్యదర్శులుగా ఎస్.కిష్టప్ప, కె.హనుమంతరెడ్డి, హెచ్.శంకర్, కె.మహేష్‌రెడ్డి, జి.గోవర్ధన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.ఆంజనేయులు, జి.శ్రీనివాసులు, హెచ్.మద్దానప్ప, కె.తిమ్మప్ప, కె.తిప్పేస్వామి, జి.గోపాల్, జి.ఎర్రన్న,టి.మారుతి, ఎన్.చంద్ర, కె.తిప్పేస్వామి, బి.పాతన్న, ఎస్.మంజునాథ, బి.ఆంజనేయులు, పెద్ద రమణ, జి.వెంకటేవులు, ఎం.ఆంజనేయులును ఎంపిక చేశారు. నూతనంగా ఎంపికైన సభ్యులు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

గుమ్మఘట్ట: గుమ్మఘట్ట వైస్ ప్రెసిడెంట్‌లుగా ఈశ్వరరెడ్డి, నాయకుల తిప్పేస్వామి, జనరల్ సెక్రటరీలుగా బీటీపీ హనుమంతు, లక్ష్మీకాంతారెడ్డి, బసవరెడ్డి, తిప్పేస్వామి, సెక్రటరీలుగా ముకల పాలయ్య, క్యాతప్పగారి అజ్జప్ప, పాలయ్యగారి బసవరాజు, వడ్డే గోవిందు, గొల్ల రాజప్ప ,తలారి లక్ష్మన్న, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఈరయ్యగారి ఎర్రిస్వామి, ఈడిగ సురేష్,ఆకుల హనుమప్ప, బోయ తిప్పేస్వామి, రాఘవేంద్రరెడ్డి, రామచంద్ర, శివారెడ్డిలను ఎంపిక చేశారు.

బొమ్మనహాళ్/డి.హీరేహాళ్: బొమ్మనహాళ్ మండల వైస్ ప్రెసిడెంట్‌గా యు.లింగన్న, బి. బసవన్నగౌడ్, జనరల్ సెక్రెటరీగా సూర్యప్రతాప్‌రెడ్డి, కె.రామకృష్ణ, కె. దగ్గన్న, జే.బి మల్లి, సెక్రటరీగా ప్రభాకర్‌గౌడ్, మారుతి, సురేష్, బి.శివ, హెచ్. సురేష్, కార్యవర్గ సభ్యులుగా ఎస్. వన్నూరుస్వామి, జి.ఎర్రిస్వామి, తిమ్మప్ప, మహేష్, ముక్కన్న, బి. లోకేష్, నాగరాజు, పంపాపతి, శేఖర్‌గౌడ్, అశోక్‌రెడ్డి, భీమారెడ్డి, హరికృష్ణ, హరీష్, తిరుమలరెడ్డి, కె.జగన్, గిరిజారెడ్డి, జే.రమేష్, జంబన్న, కేశన్న, శరణప్పస్వామి, ఏ.వన్నూరప్ప, బి. పరమేష్, జి.శీనను ఎంపిక చేశారు.

= డి.హీరేహాళ్ మండల వైస్ ప్రెసిడెంట్ కయ్యం చిత్రయ్య, కురుబ రాజప్ప, జనరల్ సెక్రటరీగా బి. శివారెడ్డి, కె.తిమ్మప్ప, కె. మహేష్ బాబు, కె. సత్యప్ప, సెక్రెటరీగా కె.మల్లప్ప,బి. వన్నూరుస్వామి, కె. దేవరాజు, డి.రవికుమార్, కార్యవర్గ సభ్యులుగా హెచ్.వన్నూరుస్వామి, హంపన్నగౌడ్, సి. ఆంజనేయులు, లింగాయతు తిప్పేస్వామి, ఈశ్వరరెడ్డిని ఎంపిక చేశారు.



పార్టీలో చురుగ్గా పనిచేసిన వారికి పెద్దపీట

కణేకల్లు: ఎస్సార్‌సీపీలో చురుగ్గా పనిచేసిన వారికి అధిష్టానం పెద్దపీట వేసింది. మండల కమిటీలో ముఖ్యనేతలకు చోటుదక్కడంతో నాయకులతో పాటు కార్యకర్తల్లో నూతనోత్సాహం వచ్చింది. పార్టీ అధిష్టానం మంగళవారం మండల కమిటీని ప్రకటించింది. మండల ఉపాధ్యక్షులుగా కురుబ వేమన, మడాల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా రామాంజనేయులు, రవిప్రకాష్‌రెడ్డి, కె.మహేష్, రాజశేఖర్ రెడ్డిలను నియమించింది. కార్యదర్శులుగా బి. రమేష్, హనుమంతు, మృత్యుంజయ, మారుతిని నియమించింది. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎర్రిస్వామి,పి.రమేష్, తాడెప్ప, ప్రకాష్, ఆనంద్‌గౌడ్, దేవేంద్ర, నాగరాజు, ఎస్.హనుమంతు, బి.కిష్టప్ప, కుమార్, కుమ్మరి చంద్ర, మారెన్న, హమాలి వెంకటేశు, లింగమూర్తి, కె.పెద్దిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎర్రిస్వామి, లక్ష్మీరెడ్డి, రాఘవరెడ్డి, తిమ్మారెడ్డి, బాష, లాలుస్వామి, కాలెప్ప, సోముయాదవ్, గజేంద్ర, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డిని నియమించింది.

కమిటీలతో పార్టీ మరింత బలోపేతం

బెళుగుప్ప: పార్టీ మండల అధ్యక్షులుగా మచ్చన్న (విరుపాపల్లి), పార్టీ వైస్ ప్రెసిడెంట్‌లుగా జె.రామేశ్వరరెడి (బెళుగుప్ప), సోంపల్లి అశోక్ (వెంకటాద్రిపల్లి), జనరల్ సెక్రటరీలుగా కొకుంట్ల కరుణాకర్ (బెళుగుప్ప),హెచ్.నరేంద్ర (తగ్గుపర్తి), గోవిందరెడ్డి (రామసాగరం), చెన్నవీర (గంగవరం), సెక్రటరీలుగా గొల్ల హనుమంతురాయు డు (దుద్దేకుంట), ఫక్రుద్దీన్(కాలువపల్లి), గోవిందరెడ్డి (నక్కలపల్లి), గొల్ల శ్రీనివాసులు (యలగలవంక), ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా అనిల్‌కుమార్ (రమనేపల్లి), బూదెప్ప (నరసాపురం), చిన్న కుళ్లాయప్ప (అంకంపల్లి), శేఖన్న (హనిమరెడ్డిపల్లి), యు.శ్రీనివాసులు (ఆవులెన్న), కె.శివానంద(ఎర్రగుడి), పి.సత్యనారాయణరెడ్డి (గుండ్లపల్లి)లను నియమించారు.

వజ్రకరూరు: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడిగా బి.సోమశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఉస్మాన్, రామానాయుడు, జనరల్ సెక్రటరీలుగా మధుసూదన్‌రెడ్డి, అమర్‌నాథరాజు, దరూరు రమేష్, చైతన్య, సెక్రటరీలుగా రామాంజినేయులు, అల్లెప్ప, రామచంద్ర, రమేష్, తిమ్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎర్రిస్వామి, నారాయణ, మండ్ల రాజేంద్ర, సోమినాయక్, శీనానాయక్, కమలమ్మ, రవిరెడ్డి తదితరులను నియమించారు.